17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 20 ఫిబ్రవరి 2024 | పేజీలు : 11



రంగారెడ్డి : కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తి ప్రధాతగా నిలిచిన హిందూ మత ధర్మాన్ని పరిరక్షించిన మహనీయుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా సోమవారం నాడు శివాజీ చిత్రపటానికి పూలమాళలు వేసి ఘనంగా నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, ఇతర నాయకులు.

# సాకులొద్దు...

## సమస్యలకు పరిష్కారం చూపండి

- ఫిర్యాదుదారకు జవాబుదారిగా ఉండండి
- సీట్లోకి ఎప్పుడొచ్చావన్నది కాదు...
- ఫిర్యాదు ఎప్పుడొచ్చిందో చూసి పరిష్కారం చూపాలి
- వ్యక్తి ముఖ్యం కాదు... వ్యవస్థే ముఖ్యం
- జిల్లా అధికారులకు కలెక్టర్ శశాంక క్లాస్



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక జిల్లా అధికారులకు క్లాస్ తీసుకున్నారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం అనంతరం నిర్వహించిన రివ్యూ కార్యాక్రమంలో కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు దాటవేసే దోరణితో సమాదానాలు ఇచ్చిన అధికారుల తీరుతో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ప్రజావాణి ఫిర్యాదులపై మాట్లాడుతూ... ప్రజలు ఎంతో నమ్మకంతో ఇక్కడకు వస్తారని, వారు ఇచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి ఒక నోటీసు జనరేట్ చేసుకోవాలని, అందులోనే ఆ సమస్యకు సంబంధించిన పరిష్కారం వివరాలను ఎక్సెల్ షీట్‌లో పొందుపరిచి ఫిర్యాదుదారు ఎప్పుడు వచ్చి అడిగిన దాని స్టేటస్‌ను బాధ్యతగా వివరిస్తూ... సమస్య పరిష్కారానికి మార్గం చూపాలని అన్నారు.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): ఒక సమస్యపై ఫిర్యాదుదారు మీ దగ్గరకు వచ్చినప్పుడు అతనికి జవాబుదారీతనంగా సమాదానం చెప్పాలి. క్రితం వరకు ఇక్కడ నేను లేను, ఇంతకు ముందున్న అధికారి బదిలీ అయ్యారు. నేను కొత్తగా వచ్చాను. మీ ఫిర్యాదు విషయం నా దృష్టికి రాలేదు. అనే దాటవేసే సమాదానాలతో జనానికి సాకులు చెప్పద్దు. సీట్లో ఎవ్వరున్నా... అక్కడున్న అధికారి ఎప్పుడొచ్చినా... సమస్యకు పరిష్కారం చూపాల్సిందే. అక్కడున్న వ్యక్తి (అధికారి) ముఖ్యం కాదు. వ్యవస్థ ముఖ్యం. అంటూ...

**సమాచారం పంపడంలో తాత్సారమేలా.?**

వివిధ మున్సిపాలిటీలకు చెందిన బాధ్యులు... వారి పరిధిలోని జిల్లాస్థాయి సమాచారాన్ని పంపించాలని సూచించినా... సకాలం లో స్పందించని ఇరిగేషన్, సివిల్ సప్లై, ఎస్.పీ.డీ.సీ.ఎల్ తదితర శాఖల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కలెక్టర్ అడుగుతున్న ప్రశ్నకు బదులిచ్చే క్రమంలో సివిల్ సప్లై అధికారి రమేష్ రాథోడ్ నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుకు కలెక్టర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఒక ఉన్నతాధికారితో మాట్లాడేటప్పుడు ఎలా వ్యవహరించాలనే కనీస క్రమశిక్షణను పాటించడం మిగతా 2లో



## రేపు జిల్లాకు సీఎం రాక

- ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారించాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- ప్రజావాణికి 129 దరఖాస్తులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి19) : ఫిబ్రవరి 21(రేపు)న కోస్గిలో నిర్వహించే రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమానికి జిల్లాకు అధికారులందరు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. సోమవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అధికారుల నిర్దేశించి ఆయన మాట్లాడుతూ... ఫిబ్రవరి 21న కోస్గి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. రోడ్లు భవనాలు, నీటి పారుదల, మిషన్ భగీరథ, ఎస్సీ, ఎస్టీ విభాగాల అధికారులతో సంక్షేమ శాఖలకు సంబంధించిన అధికారులు స్పష్టమైన సమాచారాలతో ఉండాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధించిన శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన తెలిపారు. ప్రజావాణిలో ఆయన జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, లింగ్యానాయక్ లతో కలిసి ప్రజల నుండి 129 దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో అధికంగా రెవెన్యూ సమస్యలపై అర్జీలు రాగా పెన్షన్లు, భూమి కొలతలు, వ్యవసాయ, పంచాయతీ సమస్యలపై అర్జీలు వచ్చాయి. ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## నేడు చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19) : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పనిచేసేందుకు నేడు చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆపార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించేందుకు నిర్ణయించిందని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరుకానున్నారన్నారు. సమావేశం మొయినాబాద్ మండల పరిధిలోని హిమాయత్‌నగర్ కూడలి సమీపంలోని జె.పి.ఎల్ కన్వెన్షన్ హాల్లో జరుగుతుందని నర్సింహారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు ఎమ్మెల్యే నియోజకవర్గాలకు చెందిన నాయకులు వికారాబాద్, పరిగి, తాండూర్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు... ఇటీవలే పార్టీలో చేరిన వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునీత రెడ్డి, చేవెళ్ల, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, మహేశ్వరం నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు, జెడ్పీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని చల్ల నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సేవాలాల్ ఆశయాలను అనుసరించి ముందుకు సాగాలి

- రాష్ట్ర శాసనసభ సభాపతి ప్రసాద్ కుమార్
- వికారాబాద్‌లో ఘణంగా శ్రీశ్రీశ్రీ సద్గురు
- సేవాలాల్ 285వ జయంతి ఉత్సవాలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19) : సద్గురు సేవాలాల్ మహారాజ్ భావాలను, ఆశయాలను అనుసరించి ప్రజలు ముందుకు సాగాలని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్ లో శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జయంతి ఉత్సవాల కార్యక్రమానికి రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి లతో కలిసి భోగ్ బండార్ పూజా కార్యక్రమంలో శాసన సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహనీయుల సందేశాన్ని అనుసరించి వారి కోరికలతో మిగతా 2లో

# సాకులొద్దు...

**మొదటిపేజీ తరువాయి...** నేర్చుకోవాలని తలంటారు. ఇదే క్రమంలో ఎస్. పి.డి.సి.ఎల్ ఎస్సీని సైతం కలెక్టర్ మందలించారు. తీరు మార్చుకోవాలని హెచ్చరించారు.

***ప్రజా భవన్‌కు 5500 ఫిర్యాదులు***

రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పెద్దలు నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు రంగారెడ్డి జిల్లాకు చెందిన వివిధ సమస్యల మీద సుమారుగా 5500 ఫిర్యాదులు అందాయని, అందులో 2000లకు పైగా హౌసింగ్, 500 పింఛన్, 1300 భూ సమస్యలపైన, మిగిలినవి వివిధ అంశాలపై వ చ్చినవి ఉన్నాయని అధికారులకు తెలిపారు. ఈవివరాలన్ని కలెక్టర్ లాగిన్‌కు వచ్చాయని, ఇవన్ని వివిధ శాఖలకు మ్యాన్వల్‌గా పంపిస్తామని సూచించారు. వాటన్నింటిని పరిశీలించి పరిష్కారంకోసం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

***విధిగా ఈ ఆఫీసు నిర్వహించాలి***

జిల్లా పరిధిలోని అన్ని విభాగాలలో ఈ ఆఫీసు విధిగా నిర్వహించాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ శశాంక ఆదేశించారు. ఒకవేళ ఈ ఆఫీస్ నిర్వహణపై అవగాహన లేని అధికారులు... దానిగురించి తెలుసుకొని పట్టు సాధించాలని సూచించారు. ఈ ఆఫీస్ విధానం మార్చి నెల నాటికి కనీసం నాలుగు విభాగాల వారైనా పూర్తిస్థాయిలో నిర్వహించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. వరుసగా మరో మూడు నాలుగు నెలల్లో అన్ని విభాగాలలో ఈ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగానే జిల్లా, డివిజన్, మండలం, మున్సిపాలిటీ వంటి వివిధ స్థాయిలలో సంబంధిత బాధ్యతగల అధికారులు విధిగా అధికారిక ట్విట్టర్ ఖాతా కూడా ఒకటి క్రియేట్ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు ఏమైనా వస్తే వాటిని ట్వీట్ చేస్తామని అన్నారు. కలెక్టర్ ద్వారా వచ్చిన ట్వీట్‌ను తక్షణమే పరిశీలించి 24 - 48 గంటలలో వివరణ ఇవ్వాలని, తద్వారా పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ సూచించారు. ఈట్విట్టర్ ఖాతాను ఎందుకు ఉపయోగించాలంటే... రంగారెడ్డి జిల్లాలో 55 శాతానికి పైగా అర్బన్, 45 శాతం వరకు రూరల్ ఏరియాను కలిగి ఉంది కాబట్టి... అత్యధికులు విద్యావంతులు కావడం చేత ఆన్‌లైన్ ద్వారానే ఫిర్యాదు చేసే అవకాశం ఉన్నదని గ్రహించడం జరిగిందని తెలిపారు. ఈక్రమంలోనే ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆలోచించి... అవసరాన్నిబట్టి సోషల్ మీడియాను వాడుకోవాలని సంకల్పించినట్టు కలెక్టర్ సూచించారు. ఈ రకంగా వాడుకునే సోషల్ మీడియా దుర్వినియోగం కాకుండా అధికారులు జాగ్రత్త వహించాలని, అందుకు ఎవ్వరికి వారే బాధ్యత వహించాలని కలెక్టర్ సూచించారు.

## ప్రజావాణికి 114 ఫిర్యాదులు



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 114 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ మొత్తం అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, డిఆర్ఓ సంగీత, జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, మండల స్థాయి అధికారులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# సేవాలాల్ ఆశయాలను అనుసరించి ముందుకు సాగాలి



**మొదటిపేజీ తరువాయి...** మెదలుకుంటే కొంతమేరకైనా వారి దీవెనలు మనకు ఉంటాయన్నారు. మహా పురుషుల బాటలో నడిచినట్లైతే తమ జీవన విధానంలో మార్పులు వస్తాయని ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. ప్రజల సహకారంతో తాండాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ రంగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. జిల్లాలో పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. యువత చెడు అలవాట్లకు గురికాకుండా కుటుంబంలో ఆర్థికంగా ఎదిగేందుకు తమ పాత్ర ఉండాలని సూచించారు. జిల్లాలో పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్ది యువతకు యువతకు ఉపాధి అవకాశ కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్



సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... బంజారా కుటుంబాల్లో వెలుగు నింపిన సంత్ సేవాలాల్ చిరస్మరణీయులని కొనియాడారు. కుల మత, రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు గ్రామాలు, తండాల అభివృద్ధికి సహకారం అందించాలని ఆమె కోరారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ... చదువుని ఆయుధంగా మార్చుకొని సమాజంలో అన్ని రంగాల్లో బంజారా యువత రాణించాలని సూచించారు. మహనీయులను మార్గదర్శకంగా ఎంచుకొని జాతి సమూహంలో మంచిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం విద్యా విధానంలో ఎన్నో మార్పులు తీసుకొని వస్తూ కార్పొరేట్ విద్యను అందిస్తుందని, ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్డీవో విజయ్ కుమారి, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కోటాజి, వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో వినయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, సద్గురు సేవాలాల్ మహారాజ్ సంఘం కమిటీ సభ్యులు కిషన్ నాయక్, పాండు నాయక్, పరుశురాం నాయక్, రెడ్యా నాయక్, రాఘవ నాయక్ , రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటి ఎగుమతుల్లో తెలంగాణ అగ్రస్థానం : మంత్రి శ్రీధర్ బాబు



**హర్డ్‌వేర్ పార్కులో అపోలో మైక్రో సిస్టమ్స్‌కు భూమి చేసిన మంత్రి**

మహేశ్వరం, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19) : ఐటి ఎగుమతుల్లో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల హర్డ్ వేర్ పార్కులో అపోలో మైక్రో సిస్టమ్స్‌కు (డిఫెన్స్) భూమి పూజాచేశారు. అనంతరం ఫ్యాబ్‌సిటీలోరీన్యూస్‌సోలార్ ఎనర్జీ సిస్టమ్స్ ఎంఓయు కార్యాక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఐటి ఎగుమతుల్లో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధిలో పారిశ్రామిక ప్రగతి కీలకమని తెలిపారు. రాష్ట్రం రాబోయే 2050 సంవత్సం వరకు ప్రణాళిక తీసుకోని ఐటి రంగంలో అభివవృదిద్ధి చేస్తామని, పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలు సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. చిన్న స్థాయి నేతలు కూడ పారిశ్రామిక వేత్తలు అవుతమని వచ్చిన వారికి అన్ని సదుపాయాలు అందిస్తామని వారికోసం ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, కాంగ్రెస్ నాయకులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి,ఏనుగు జంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఐరన్ పరిశ్రమ నిర్వాహకుల నిర్లక్ష్యం..

## కార్మికులను వెంటాడుతున్న ప్రమాదం

- ముగ్గురు కార్మికులకు తీవ్రగాయాలు ఆస్పత్రికి తరలింపు





కొందుర్గు, మేజర్ న్యూస్ ( పిబ్రవరి 19 ) : పరిశ్రమలు కనీస వసతుల కల్పనలో పరిశ్రమ యజమాన్యం ఎప్పటికప్పుడు చర్యలు తీసకోకపోవడం మూలంగా రియాక్టర్లు పేలి ఐరన్ పరిశ్రమలు పెద్ద అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఉవ్వెత్తున ఎగిసిపడిన మంటలు ఆకాశాన్ని మబ్బులుగా తాకే దట్టమైన పొగలతో ఒకేసారిగా కొందుర్గు ప్రాంతం ఉలిక్కిపడింది. చుట్టు పక్కల చూసిన వారు జంకుతుంటే పరిశ్రమల లోలోపల ఉన్నకార్మికుల పరిస్థితి చెప్పనక్కర్లేదు ఊపిరికోసం దట్టమైన పొగలను దాటుకుని కార్మికులు ఉరుకులు పరుగులు పెట్టిన ఘటన ఒక్కసారి ఊహించుకుంటేనే భయం వేస్తుంది. పెద్ద పరిశ్రమలో ఎప్పటికప్పుడు యజమాన్యాలు పరిశీలించకపోవడం మూలంగా ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటుంటే కార్మికుల ప్రాణాలు గాలిలో కలుస్తూవస్తున్నాయి. ఎప్పటికప్పుడు పరిశ్రమలను పరిశీలించాల్సిన అధికారులు కార్మికుల సేఫ్టి గురించి పట్టించుకోవాల్సిన విబాగాలు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరించడం కారణంగానే ఇలాంటి ప్రమాదాలు గతంలో, ప్రస్తుతం చోటుచేసుకుంటున్నాయి. అంటూ మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అస్వస్థకు గురైనా ముగ్గురు కార్మికులు**

కొందుర్గు పంచాయితి పరిధిలోని స్కాన్ ఎనర్జి ఐరన్ పరిశ్రమలో సోమవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటన జరిగిన సమయంలో రియాక్టర్లు పేలి పెద్దఎత్తున మంటలు ఎగిసి పడ్డాయి అక్కడ విధులు నిర్వహిస్తున్న పలువురు కార్మికులు మండల వాసులు చూసి అక్కడికి వెళ్ళారు ఇందులో ముగ్గురు కార్మికులు కమల్ కిషోర్(30), అనిల్‌పాశ్వన్(30), మహదేవ్‌యాదవ్ (35)లు గాయాలపాలై తీవ్ర అస్వస్థకు గురయ్యారు. ఐరన్ పరిశ్రమలో దట్టమైన పొగమంచును బయటికి వచ్చిన విషయాన్ని తెలుసుకున్న తహసీల్దార్ రమేష్‌కుమార్, షాద్‌నగర్ రూరల్ సిఐవెంకట్‌రెడ్డి, ఎస్ఐ కృష్ణయ్య,లు పరిశ్రమ వద్దకు వెళ్ళి పరిశిలించారు. అదేవిదంగా అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అర్పివేశారు.

# ఓటరు జాబితా పక్కాగా రూపొందించాలి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19) : రానున్న పార్లమెంట్ ఎన్నికల కోసం చేస్తున్న ఏర్పాట్లలో భాగమైన ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందేలా అన్ని స్థాయిలలో పకడ్బందీ పరిశీలన జరపాలని సంబంధింత అధికారులను కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్‌లో ఈఆర్ఓలు, ఏఇఆర్ఓలు, నోడల్ ఆఫీసర్లతో పార్లమెంట్ ఎన్నికలపై సమీక్ష జరిపారు. ముఖ్యంగా 18 -19 సంవత్సరాల వారు ఏ ఒక్కరు కూడా తప్పిపోకుండా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. 2024 ఏప్రిల్ 01 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న వారి నుండి సైతం దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని గుర్తించే క్రమంలో అదనపు సిబ్బంది సైతం అందుబాటులో ఉండేలా (రిజర్వ్) చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా 10 శాతం మేర అదనంగా సెక్టోరల్ అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో మార్పులు-చేర్పులు, తొలగింపులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల పరిశీలనను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మృతి చెందిన ఓటర్ల పేర్ల తొలగింపు విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించి, మరణ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించిన మీదటే ఓటరు జాబితా నుండి పేరు తొలగించాలని కలెక్టర్ సూచించారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామంలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా రూ.25 లక్షలతో సీసీ రోడ్డు పనులకు వారు భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంబయ్యగౌడ్, రాములు, వెంకటప్ప, సంజీవ్, మహిపాల్, నర్సిములు, వడ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో నవీన ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

### అవార్డులు అందించిన రిటైర్డ్ ఐఏఎస్ జయప్రకాశ్ నారాయణ



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గణితంపై నిర్వహించిన పరీక్షలో కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ కాన్వెంట్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతీలో రిటైర్డ్ ఐఏఎస్ జయప్రకాశ్ నారాయణ చేతుల మీదుగా పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని బి.అక్షిత, 9వ తరగతి సాయిశ్రీ, పదో తరగతి రాజు, అభిషేక్‌లు జిల్లా స్థాయి అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ భవిష్యత్‌లు మరిన్ని అవార్డులు అందుకుంటూ పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న విద్యార్థులను శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ అధ్యక్షుడు అమరేశ్, పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు అభినందించారు.

## కుల్కచర్ల పిఎసిఎస్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19):కుల్కచర్ల మండల నూతన పిఏసిఎస్ చైర్మన్ గా ఎన్నికైన కనకం మొగులయ్య ను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతు సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షుడు భరత్ కుమార్, మండల అధ్యక్షుడు బి ఎస్ ఆంజనేయులు, కుల్కచర్ల ఎంపీటీసీ ఆనందం, మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, విఠల్ నాయక్, జలీల్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశంకు హాజరైన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): మోత్కూరు గ్రామం లో పండాల పురుషోత్తం నూతన గృహ ప్రవేశంకు హాజరై, పూజా కార్యక్రమంలో పాల్గొన్న కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ. ఈ కార్యక్రమంలో ముత్యాల రెడ్డి,రామకృష్ణ ధనేశ్వర్,ఆనంద్, లింగయ్య,మల్లేశం, సలీం,రామలింగం, సర్దార్,రవికుమార్, మహిపాల్,చింతల ఆనంద్,మడుగు మల్లేశం,చంద్రయ్య, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండలం వ్యాప్తంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు

**హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు పల్లెపల్లెనా, మండల కేంద్రాలు, పట్టణాల్లో యువకులు పెద్ద ఎత్తున ర్యాలీలు తీశారు. జై శివాజీ.. జైజై శివాజీ, భారత మాతాకీ జై, భవానీ మాతాకు జై అంటూ నినాదాలు చేశారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా శివాజీ ఉత్సవ విగ్రహాలతో భారీ శోభాయాత్రలను నిర్వహించారు.**



### పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు





తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): మండలంలో ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని చెంగోల్, కోట బాస్పల్లి, అల్లాపూర్, గౌతాపూర్ తదితర గ్రామాల్లో యువకులు ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ 16 సంవత్సరాల వయసులో కత్తి పట్టి యుద్ధం చేసిన వీరుడు మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన ధీరుడు 300 పైగా యుద్ధాలు చేసి ఏ ఒక్క యుద్ధంలోనూవిజయం తప్ప ఓటమి చెందని యోధుడు. ధైర్యానికి దేశభక్తికి దైవభక్తికి ధీరత్వానికి మారుపేరు నవతరానికి ఒక స్ఫూర్తి చత్రపతి కోట్లాది భారతీయులకు స్ఫూర్తిదాయకుడు. అన్నింటికంటే ముందు దేశం ఆ తర్వాత గురువు తర్వాత తల్లిదండ్రులు కనుక తన గురించి ఆలోచించక దేశం గురించి ఆలోచించేవాడు అని చెప్పాడు. ఈ కార్యక్రమంలో చెంగోల్ గ్రామానికి చెందినరాము, చత్రపతి శివాజీ యువజన సంఘం నాయకులు, కోట బాస్ పల్లి గ్రామ పెద్దలు సురేందర్ రెడ్డి , వెంకట్రాంరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ మొగులప్ప,సురేష్, యువకులు, గౌతాపూర్ గ్రామానికి చెందిన శివాజీ యువజన సంఘం నాయకులు యువకులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం - స్పెషలాఫీసర్ వెంకటయ్య గౌడ్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): తాండూరు మండల పరిధిలోని చింతామణి పట్నం గ్రామంలో ఎం.ఆర్.ఇ.జి.ఎస్ నిధుల నుండి ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను 120 మీటర్ల పొడవు పనులను ప్రారంభించిన ప్రత్యేక అధికారి ప్రస్తుత ఎంఈఓ వెంకటయ్య గౌడ్ఎంపీటీసీ రత్నమాల రాము యాదవ్ మాట్లాడుతూ తాండూరు శాసనసభ్యులు భయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామ లో సిసి రోడ్డు పనులు కు నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి తీసుకువస్తామని పేర్కొన్నారు. అనంతరం ఏం ఎం ఈ ఓ స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ... చెంగోల్ గ్రామానికి 15 లక్షల రూపాయలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు అయినట్లు 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం ఐదు లక్షలతో మురుగు కాలువల నిర్మాణం త్వరలో చేపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రవి, రేఖం రమేష్, బాలకృష్ణ నరసింహులు గౌడ్, లక్ష్మీ కాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాంబాబు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి19): జిల్లా స్థాయి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాంబాబు సోమవారం ఒక ప్రకటన తెలిపారు. వ్యాసరచన , నినాదాలు, పోస్టర్ మూడు విభాగాల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేను రాత్రిపూట మిలినియర్ గా మారినట్లయితే , నేను ఆ డబ్బును ఎలా ఉపయోగించగలను అనే అంశంపై వ్యాస రచన పోటీ నిర్వహించడం జరుగుతుందని, 300 పదాలతో ఇంగ్లీషు, తెలుగు, హిందీ భాషల్లో రాయవచ్చని అన్నారు.సమ్మేళనం యొక్క పొదుపు శక్తి అనే అంశంపై నినాదాల పోటీని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోస్టర్ ఊటీ డిజిటల్, సైబర్ పరిశుభ్రత అనే అంశంపై చేతితో డ్రా లేదా డిజిటల్ గా కానీ ఇంగ్లీష్, తెలుగు , హిందీ భాషల్లో వేయవచ్చునని అన్నారు. పాల్గొనే వారి పేరు, పబ్లిక్ , ప్రైవేట్ , పాఠశాల కళాశాల పేరు, పాల్గొనే వారి వయసు, ఫోన్ నెంబర్, పార్టిసిపేట్/ గార్డియన్ పేరు దరఖాస్తులో పేర్కొనాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ మూడు పోటీలలోని విజేతలకు బహుమతి , సర్టిఫికెట్ ప్రధానం అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో బహుమతి, సర్టిఫికెట్ తో పాటు సన్మానం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు, విద్యా సంస్థల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనేందుకు ఈనెల 22 సాయంత్రం 5 గంటల లోపు లీడ్ బ్యాంక్ మేనేజర్ ఈ మెయిల్ జూఛీరు.రిజీజ్ఱుట్చఛ్చీఃజర్ఱుజీజూ.ఛౌఝ కు వ్యాసం, నినాదం, పోస్టర్ల వివరాలు పంపించాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల యజమానులు తమ ఆసుపత్రులను డిఎంహెచ్ఓ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించాలి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి. పల్వాన్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి19):జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల యాజమానులు తమ ఆసుపత్రులు అన్నింటిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి. పల్వాన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రైవేట్ ఆసుపత్రులలో కాన్పులు చేసేవారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలన్నారు.రిజిస్ట్రేషన్ లేని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడున నని ఆయన వెల్లడించారు.ప్రైవేట్ ఆస్పత్రుల వారు మరియు గైనకాలజిస్టులు చేసిన కాన్పుల వివరములను వెంటనే ఈ బర్త్ పోర్టల్ లో (ఛ ఛౌట్టజి ఇౌట్ట్ఱజూ) ఎంట్రి చేయాలని ఆయన తెలిపారు.ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రాధాన్యతగా అన్ని సహజ కాన్పులు చేసేటట్టు చూడాలని సూచించారు. ఇండికేషన్ లేకుండా అనవసరంగా కోత కాన్పులు అనగా సిజేరియన్ కాన్పులు నిర్వహించరాదని ఆయన హెచ్చరించారు. ఒకవేళ చేసినచో ఆసుపత్రి పైన సంబంధిత గైనకాలజిస్ట్ పైన చట్ట రీత్యా చర్యలు తీసుకోబడునని తెలిపారు.

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కలిసిన పరిగి మున్సిపల్ కమిషనర్



పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): పరిగి మున్సిపల్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వెంకటయ్య సోమవారం పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పరిగి మున్సిపల్ పట్టణం అభివృద్ధికి కృషి చేయాలని, పట్టణ ప్రజలు ఇబ్బందులు పడకుండా అందుబాటులో ఉండి సేవలందించాలని ఎమ్మెల్యే సూచించారు.

IN THE COURT OF THE MACT CUM IV-ADDL., DISTRICT & SESSIONS JUDGE AT :: MAHABUBNAGAR
O.P.No.45 of 2023
Between:
Gunti Swamy, Rep. by Gunti @ Gunta Buchamma
...Petitioner
And
Mohd. Osman and another
...Respondents

NOTICE

To,
1. Mohd. Osman S/o Haneef, aged 35 years, Occ: Driver of Bolero Vehicle bearing No. TS08UF9824, R/o H.No. 19-02-389/26, Asifnagar, Sd.Aliguda, Hyderabad, Cell No.9948627075.
2. Srisailam Akula S/o Eshwaraiah Akula, aged not known but major Owner of Bolero Vehicle bearing No.TS08UF9824, R/o H.No.4-138, Bowrampet Village, Quthbullapur, Medchal Dist.,
... Respondent No.1 & 2
Take notice that the above O.P. filed for compensation under 166 of M.V. r/w rule - 475 of M.V.Ruels, against you and others and it is posted on 15-03-2024 for your appearance, in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Court on 15-03-2024 at 10:30 AM, the petition will be decided ex-parte.
"By the order of the court "
Sd/- J.Ravikumar
Advocate, Mahabubnagar
Cell: 9440567616

# ఛత్రపతి 394వ జయంతి వేడుకలు

▸▸ స్త్రీని గౌరవించే హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు శివాజీ ▸▸ బిఎంసి కార్పొరేషన్ మేయర్ పారిజాత రెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 19); భరతమాత ముద్దుబిడ్డ స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ అని బీ ఎం సీ కార్పొరేషన్ మేయర్ పారిజాత రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ లో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొని, అదేవిధంగా బడంగ్పేట్ కాంగ్రెస్ యూత్ సభ్యులు చిగిరింత దయాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ మహారాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి బిఎంసి కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చత్రపతి మహారాజ్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... భారత దేశన మరాఠా సామ్రాజ్యం నెలకొల్పి.. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మరాఠా వీరుడిగా పేరుగాంచి భరతమాత ముద్దుబిడ్డ స్త్రీని గౌరవించి హిందూ ధర్మాన్నికి వన్నె తెచ్చిన వీరుడు శ్రీ చత్రపతి శివాజీ అని కొనియాడారు. 394 వసంత లలో కూడా చత్రపతి శివాజీ జ్ఞాపకాలు గుర్తు చేసుకొని వారి జీవిత చరిత్రను భావితరాలకు అందిస్తున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. శ్రీ చత్రపతి శివాజీ మహారాజు ఆశయాలు భావితరాలకు ఎంతో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, నాయకులు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, రాళ్ల గూడెం శ్రీనివాస్ రెడ్డి, బోయ పల్లి గోవర్ధన్ రెడ్డి, బాలింగాని జంగయ్య, బోయ పల్లి రాఘువేందర్ రెడ్డి గట్టు బాలకృష్ణ, అమృత నాయుడు, సోమ వరుణ్, వంగేటి ప్రణయ రెడ్డి, దీక్షిత్, తిరుమల్ , కార్యకర్తలు అభిమానులు యువకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

## ఏబీవీపీ జిల్లా విద్యార్థి సేవా కన్వీనర్ సాయి కిరణ్




కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): మరాఠా యోధుడు చత్రపతి శివాజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఏబీవీపీ జిల్లా స్టూడెంట్ ఫర్ సేవా కన్వీనర్ ఆనేగౌని సాయికిరణ్ గౌడ్ తెలిపారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కందుకూరు నగర శాఖ ఆధ్వర్యంలో సోమవారం నగర కేంద్రంలో ఛత్రపతి శివాజీ 394 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా అనేగౌని సాయికిరణ్... మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ 1630 ఫిబ్రవరి 19 న పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర శివనేరి కోటలో షాహాజీ, జిజియాబాయి దంపతులకు జన్మించారన్నారు. శివాజీ తన తల్లి దగ్గర పుట్టిన భూమి పైన, ప్రజల పైన ప్రేమ కలుగునట్లు విద్యాబుద్ధులు,చిన్నప్పటినుండి భారత రామాయణ బలి చక్రవర్తి గాథలు విని వీర లక్షణాలు నేర్చుకున్నాడని అన్నారు. 17 ఏండ్ల వయసులోనే తను తొలి యుద్ధం చేసి గెలుపొందాడని, 17 వ శతాబ్దంలో హిందూ రాజ్యాల పై సుల్తానుల,మొఘలుల దాడులు చేస్తూ ఢిల్లీ నుంచి దక్కన్ వరకు మొత్తం ఆక్రమిస్తున్న తరుణంలో శివాజీ వారికి ఎదురొడ్డి నిలిచి యుద్దాలు చేసి హిందూ రాజ్యాలను స్థాపించాడన్నారు. సుల్తానుల, మొఘలుల రాజ్యాలను కొల్లగొట్టినా...సామాన్య జనల పై దాడి చెయ్యలేదని ఏ కి హాని కలిగించలేదని మానబంగాలు జరగనివ్వకుండా పరాయి ని తన కన్న తల్లిగా భావించేవాడని పేర్కొన్నారు. పరమత సహనంతో లౌకిక పాలకుడుగా అన్ని మతాలకు అనుకూలంగా ఉండి, అన్ని మతాల ప్రజలను బాగా చూసుకునేవాడని అన్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా అనేక తిరుగుబాట్లు చేసినప్పటికీ ఆయన పాలనలో ముస్లింలు తగిన విదంగా గౌరవించబడ్డారన్నారు. ఎన్నో దేవాలయాలను,మసీదులను కట్టించాడని,గోవు హత్యలను కాకుండా చూశాడని, ఏనాడూ కూడా పవిత్రమైన ప్రదేశాల పైన దాడి చెయ్యలేదని ,హిందూ సాంప్రదాయ బద్దంగా కోటలను నిర్మించాడని తెలిపారు. నేడు భారతదేశంలో హిందూ సంప్రదాయం ఇంకా ఉంది అంటే ముఖ్య కారకులని,శివాజీ జీవితం అందరికి ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ సోషల్ మీడియా కన్వీనర్ మణికుమర్, అనిల్ కుమార్, ప్రశాంత్,వంశీ, క్రాంతి, చందు,చంద్రశేఖర్, సందీప్, శివకుమార్, భాను ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో త్రాగునీటి సమస్యపై చర్యలు తీసుకోవాలి : ఎంపీడివో శైలజ





మహేశ్వరం,మేజర్న్యూస్( ఫిబ్రవరి 19): గ్రామల్లో త్రాగునీరు సరఫరా పై చర్యలు తీసుకోవాలని ఎంపీడివో శైలజ అన్నారు. సోమవారం మండల సమావేశం మందిరంలో జిల్లా కలె క్టర్ ఆదేవాల మేరుకు పంచాయితీ కార్యాదర్శిలతో సానిటేషన్ ,త్రాగునీటి సరఫరా గురించి సమావేశం నిర్వహించారు. ఈ శైలజ మాట్లాడుతూ... వెసవికాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని , పారిశుద్ధ్యం ప్రత్యేక చర్యలు చేపట్టలని అధికారులకు సూచించారు. అనంతరం మహేశ్వరం గ్రామ పంచాయితీలోని హరితహారం నర్సరీని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రవీందర్రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# శౌర్యానికి ప్రతీక ఛత్రపతి శివాజీ

-మరాఠా సామ్రాజ్యానికి పునాది వేసిన ధీరుడు

-చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి19):మరాఠా సామ్రాజ్యానికి పునాది వేసిన ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు బీఆర్ఎస్ యువ నాయకులు పట్లోల్ల కార్తీక్ రెడ్డి.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలో కౌన్సిలర్ లక్ష్మీనారాయణ,దేవరాయ సుధాకర్,గుండు నర్సింగ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో బిఆర్ఎస్ యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ. ఛత్రపతి శివాజీ భారతదేశాన్ని మొఘలుల బారి నుండి విముక్తి చేసి, మరాఠా సామ్రాజ్యానికి పునాది వేశాడు. మొఘలులకు వ్యతిరేకంగా యుద్ధానికి దిగిన శివాజీ శౌర్య పరాక్రమాలు చరిత్రలోని బంగారు పుటలలో నిక్షిప్తమయ్యాయి. భారతదేశంలో శివాజీ ఒక ప్రత్యేక స్థానాన్ని సం పాదిం చుకున్నాడు. నేటికీ ఛత్రపతి శివాజీని శౌర్యానికి ప్రతీకగా చెబుతుంటారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకాలనీలో ఉన్న మరాఠాలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బీజేఎంసీలో మంచినీటి సమస్యల పరిష్కారానికి చొరవ : మేయర్ బుర్ర మహేందర్గౌడ్



గండిపేట్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 19) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్గౌడ్ అన్నారు. సోమవారం హిమాయత్సగర్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ ఛాంబర్లోని జలమండలి అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి లేకుండా కొన్ని కాలనీలో 6 రోజుల వరకు నీరు అందడం లేదన్నారు. ప్రతి కాలనీకి 3 రోజులకు అయినా నీటిని సరఫరా చేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, అవసరాలకు అనుగుణంగా కొత్తగా నిర్మించిన మంచినీటి రిజర్వాయర్ నుంఇ నీటిని సరఫరా చేయాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బీ.శరత్చంద్ర, కార్పొరేటర్ బుర్ర సాగర్గౌడ్, వాటర్ బోర్డు మేనేజర్ వర్క్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్, గోకరి సురేష్గౌడ్, పాపయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతోత్సవాలు



కడ్తాల్, మేజర్న్యూస్(ఫిబ్రవరి 19): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతోత్సవ కార్యక్రమాన్ని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ మాధారం శేఖర్ గౌడ్, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తులసీరాం, శంకర్, శ్రీను, లాల, రాజు, రాము, అమర్,శివ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు మున్సిపల్ బడ్జెట్ 65 కోట్ల 39 లక్షలతో ఆమోదం

## - ప్రతి వార్డుకు సమానంగా నిధులు కేటాయింపు - ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన కౌన్సిలర్స్




తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19)ః తాండూరు మున్సిపల్ బడ్జెట్ 65 కోట్ల 38 లక్షలతో ఆమోదం తెలిపారు. తాండూరు పట్టణంలోని కొత్త మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన బడ్జెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. 2024 ప్రారంభం నిలువ ఐదు కోట్ల 18 లక్షలు కాగా 2024-2025 కాను అంచన సాధారణ ఆదాయం 25 కోట్ల 64 లక్షలతో బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. అంచనా వ్యహం బడ్జెట్ కింద 65 కోట్ల 39 లక్షలతో ప్రవేశపెట్టగా కౌన్సిలర్ ఆమోదం తెలిపారు. దింతో పాటు మున్సిపల్ లో ఉన్న నాలుగు కోట్ల నిధులతో ఒక్కొక్క వార్డుకు పది లక్షల చొప్పున 36 వార్డులకు సమానంగా కేటాయించారు. అత్యవసరంగా పనులు చేయాలనుకుంటే 50 లక్షల రూపాయలను చైర్ పర్సన్ ఆమోదం తో పనులు చేసుకోవచ్చునని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న అధ్యక్షతన జరగగా ముక్య అతిథిగా మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు పట్టణ అభివృద్ధి కోసం నిధుల కొరత లేదని,ఎమ్మెల్యే గ్రాంట్ కింద కూడా నాలుగు కోట్ల రూపాయలను మున్సిపల్ కి ఇస్తానని ఆయన పేర్కొన్నారు. తాండూరు పట్టణ అభివృద్ధి కోసం అందరు కలిసిమెలిసి ఉంటూ ముందుకు సాగాలని రాజకీయ విభేదాలు పక్కకు పెట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న,వైస్ చైర్ పర్సన్ దీప నర్సింహులు, కమిషనర్ విక్రమ్ రెడ్డి తోపాటు పలువురు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా చెల్లపూర్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19)ః మండలం లోని చెల్లపూర్ గ్రామంలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 394 వ ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా శివాజీ విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ టెంపుల్ నుండి శివాజీ విగ్రహం వరకు శోభాయాత్ర చేశారు. అనంతరం విద్యార్థులతో ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పటేల్ విజయ్ కుమార్, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, వైస్ ఎంపిపి మహిపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకట్రావు, మాజీ వైస్ ఎంపీపీ బోడి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ జడ్పిటిసి వెంకటమ్మ, పకీరప్ప, మాజీ సర్పంచ్



శరణమయ్య, సర్పంచ్ కిష్టమ్మ, బాల్రాజ్, లింగప్ప, రైతు సమన్వయ జిల్లా మెంబర్ మల్లేష్, సుంకరి శివకుమార్ రెడ్డి, శ్రీనివాస్, వెంకట్ రాములు, శ్యామరెడ్డి, దాసరి రాజప్ప, అల్లాపురం రమేష్, వాడు మెంబర్ సుంకర శ్రీనివాస్ ఎం రఘు, యూ. నర్సింలు, కె. నరేష్, శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు ఏ. దేవేందర్ హన్మంతు శేఖర్, సి మహిపాల్, రాజు మహేష్ సాయి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ జయంతి వేడుకలు

## పూల మాలలు వేసి నివాళులు అర్పించిన యువకులు



కోట్ పల్లి, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 19):కోటిపల్లి మండల కేంద్రంలో సోమవారం బజరంగదళ్ యువ సైన్యం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ 394 వ జయంతిని పురస్కరించుకొని బైక్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పతంగే పాండు మాట్లాడుతూ... చత్రపతి శివాజీ మహారాజ్ మొగలుల సామ్రాజ్యాన్ని గడగడలాడించి వారిని ఈ దేశం నుంచి తరిమి కొట్టి మన దేశాన్ని రక్షించడంలో చత్రపతి శివాజీ మహారాజ్ మరాఠా సామ్రాజ్య యోధుడు కీలక పాత్ర వహించారని ఆయన తన తల్లి యొక్క ఆశీర్వాదం తీసుకొని మొగలాయిలను అంతమొందించి ఈ దేశ రక్షణకు పాటుపడిన గొప్ప మహానీయుడని ఆయనను కొనియాడారు గ్రామ యువకులు ఆయన చూపిన మార్గంలో నడుచుకొని మీరు కూడా ఈ గ్రామానికి ఈ దేశానికి ఎల్లప్పుడూ రక్షణగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ యువ సైన్యం రాజు, గుజ్జరి సుధీర్, తమ్మలి ప్రణయ్, మహేష్, నిఖిల్, గ్రామ పెద్దలు కిరణ్ కుమార్, సంతు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ అన్వేష్ కుమార్ రెడ్డిని సన్మానించిన బిజెపి నాయకులు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19)ఃకుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ లో ఇటీవలే ఎస్.ఐ గా భాధ్యతలు స్వీకరించిన అన్వేష్ కుమార్ రెడ్డి ని పోలీసు స్టేషన్ లో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గాదె మహిపాల్, గిరిజన మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు గోవింద్ నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాటన్ పల్లి అంజిలయ్య,మాజీ సర్పంచ్ జానకీ రాం చౌహాన్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎస్ఐ బాధ్యతలు స్వీకరించినందుకు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.న్యాయాన్ని ఆశ్రయించి పోలీసు స్టేషన్ వచ్చిన భాధితులకు సత్వరమే కేసులు విచారణ చేసి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గడుసు మహిపాల్, మాల విజయ్, గుండుమళ్ళ శ్రీనివాస గౌడ్, కొండ ఆంజనేయులు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు రాంచంద్రయ్య, రాములు, శిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 394వ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19)ః దోమ మండలపరిధిలోని అయినాపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ అంగరంగ వైభవంగా సోమవారం నాడు 394 వ ఫిబ్రవరి 19 జయంతి సందర్భంగా ఘన నివాళి జరుపుకోవడం అదేవిధంగా బైక్ ర్యాలీ కూడా నిర్వహించారు. భారతదేశ చరిత్రలో గొప్ప యోధులు, సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేర్లలో ఛత్రపతి శివాజీ పేరుకు ఎంతో ప్రత్యేకత ఉంది. ఆయన పేరు ఉంటే హిందూ మతం ఉత్సాహంతో ఉప్పొంగిపోతుంది. చిన్నతనంలోనే మొఘలుల దాడులలో హిందూ మతం అంతరించి పోతుందని, వారితో యుద్ధంలో ఓడిపోయి అందరూ చేతులెత్తేసిన వేళ శివాజీ మహారాజు మండే నిప్పు కణికలా దూసుకొచ్చాడు. మొగల్ రాజులతో ఎంతో వీరోచితంగా పోరాడాడు. అందుకే హిందూమతాన్ని కాపాడిన ఘనత ఒక్క మరాఠా మహారాజు శివాజీకే దక్కుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అందుకే ఆ యోధుడి జన్మదినోత్సవాన్ని భారతదేశ వ్యాప్తంగా ఒక వేడుకలా జరుపుకుంటారు. ముఖ్యంగా మహారాష్ట్రలో ఒక పండుగలా నిర్వహిస్తారు. చరిత్రను పరిశీలిస్తే, 1674లో శివాజీకి చక్రవర్తిగా పట్టాభిషేకంచేవారు. అంతటి గొప్ప వీరయోధుడి 394వ జయంతి నేడు. ఈ సందర్భంగా ఆయన పుట్టినప్పటి నుంచి వీర మరణం పొందే వరకు ఎలాంటి విజయాలు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు చత్రపతి మహారాజ్ యువజన సంఘాలు కుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీలోని వీరత్వాన్ని నేటి యువత ఆచరించాలి

- పరిగి మాజీ శాసనసభ్యుడు కొప్పుల మహేష్ రెడ్డి
-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు
-కవి ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ భాస్కర యోగి
-పుట్టాపహాడ్ లో శివాజీ విగ్రహ ఆవిష్కరణ





కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19)ఃఛత్రపతి శివాజీలోని వీరత్వాన్ని నేటి యువత ఆచరించి నవ సమాజ నిర్మాణానికి పాటు పడాలని మాజీ శాసనసభ్యుడు కొప్పుల మహేష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు, కవి ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ భాస్కర యోగి అన్నారు. కుల్కచర్ల మండలంలోని పుట్టాపహాడ్ గ్రామంలో సోమవారం శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకల సందర్భంగా శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....శివాజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. శివాజీ మహారాజ్ ఎన్నో యుద్ధాలలో విజయాలు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త బలిజ రాజు, బృంగి హరికృష్ణ, వైస్ ఎంపిపి రాజశేఖర్ గౌడ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధారూర్ తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సాజిదాబేగం



ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19)ః మండల తాసిల్దారుగా సోమవారం సాజిదా బేగం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆమె తెలంగాణ సచివాలయంలో విధులు నిర్వహించి బదిలీపై వచ్చారు. ఇక్కడ తహసిల్దార్ గా పనిచేసిన భువనేశ్వర్ సిసిఎల్ కు బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

## శివాజీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకులు




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): హైందవ సమాజాన్ని ఏకతాటి పైకి వచ్చి సమైక్యతను చాటిన మహానుభావుడు ఛత్రపతి శివాజీ అని ఆర్ఎస్ఎస్ గోల్కొండ బాగ్, గేటెడ్ కమ్యూనిటీ ప్రముఖ మలిపెద్ది శంకర్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామంలో సోమవారం ఛత్రపతి శివాజీ 394 వ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైందవ సమాజంను ఏకం చేసి ఎంతో మందిని ఎదుర్కొని ప్రాణాలు కోల్పోయిన మహానీయుడు ఛత్రపతి శివాజీ అని వ్యాఖ్యానించారు. శివాజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఖానాపూర్ చౌరస్తా నుంచి వట్టినాగులపల్లి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. శ్రీ సంకట హనుమాన్ దేవాలయం ప్రదక్షణ అనంతరం యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గున్నాల అమరేందర్‌రెడ్డి, నార్సింగి సింగిల్ విండో చైర్మెన్ తోలుకట్ల కృష్ణ, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, బీజేపీ రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దుద్దాల లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, యువజన సంఘం అధ్యక్షుడు రవి, గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్పాహార పంపిణీ



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19)ః మణికొండ మున్సిపల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ సమయానంతర అదనపు తరగతులకు హజరయ్యే 206 మంది పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీఆర్‌ఫర్ సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా మణికొండ నార్సింగి రోడ్ బిఆర్‌సికి ఎదురుగా గల గోల్డెన్ ఒరియల్ అపార్ట్‌మెంట్ నివాసులైన గరిష్ఠ నాగరికుల సంఘం వారు మొత్తం 10 రోజుల అల్పాహార సరఫరా చేయడానికి ముందుకు రాగా ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ దంపతులు వ్యవస్థ చే శారన్నారు. అనంతరం సోమవారం విద్యార్థులకు అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరలు పాల్గొన్నారు.

## శివాజీలోని హిందుత్వం కన్నతల్లి స్పూర్తి

★దేశభక్తి పోరాట పటిమను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

★బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 19); శివాజీ లోని హిందుత్వం కన్నతల్లి స్ఫూర్తి... దేశభక్తి పోరాట పటిమను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామం శివాజీ చౌకు లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ 394 జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ జయంతిని పురస్కరించుకొని ఆర్ సి ఐ రోడ్డు బాలాపూర్ లో గల చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి అక్కడ జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలో శివాజీ పుట్టకపోతే హిందుత్వమే ఉండేది కాదు అన్నారు. తల్లి స్ఫూర్తితోనే శివాజీ లో దేశభక్తి పోరాట పటమును వంట పట్టించుకోని అతి చిన్న వయస్సు లో ఎన్నో యుద్ధాలను చేసి విజయం సాధించారని అన్నారు. అందరికీ శివాజీ స్ఫూర్తి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, రాదేశ్యం రాజు జాదవ్, ఉత్తమ్, విశాల్, కృష్ణ, శ్రీకర్, సీతారాం, శేఖర్, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తిమ్మాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

**లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి**



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ బాలాజీ నగర్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సంయుక్త ఆధ్వర్యంలో మాజీ జిల్లా గవర్నర్ గంగాపురం చెన్నకిషన్ రెడ్డి పర్యవేక్షణలో నేడు మండల పరిధిలోని తిమ్మాపూర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపాడు. ఈ శిబిరంలో సాధారణ వ్యాధులతో పాటు , ల జబ్బులు , మూత్ర పిండాల వ్యాధులు , మధుమేహం , దంత సమస్యలు , కంటి జబ్బులు మొదలైనవాటికి ప్రత్యేక వైద్యుల ద్వారా ఉచిత వైద్యం అందించబడుతుందని, గ్రామ ప్రజలు , సమీప గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంజి రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో లయన్ సభ్యులు ప్రతిఒక్కరూ పాల్గొనాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



బాలాపూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19); నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్టాపన. బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ కి చెందిన సీనియర్ నాయకులు మాజీ ఎం పీ పీ సామల రంగారెడ్డి ఆధ్వర్యంలో సామల పాపి రెడ్డి గార్డెన్ లో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం లో (హనుమన్) విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీ పీ సీ సీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఎం సి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ బండారి మనోహర్, ఎర్ర జైహింద్ , పార్టీ కార్యకర్తలు అభిమానులు, సామల రంగారెడ్డి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు తదితరులు. పాల్గొన్నారు.

## సుద్ధపల్లి మాజీ సర్పంచ్‌కు శుభాకాంక్షల వెల్లువ



మాడ్గుల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 19:మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మ జన్మదిన వేడుకలను సోమవారం యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గజ్జె సత్యంగౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్‌చేయించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల రామకృష్ణ, కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గ్యార వెంకటయ్య , కాంగ్రెస్ నాయకులు గాదె గోవింద్, కొప్పుల వెంకటయ్యగౌడ్, గజ్జె గణేష్‌గౌడ్, పందుల మల్లేష్‌గౌడ్, పందుల సురేష్‌గౌడ్, కర్నాటి మోహన్, పందుల శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్నంలో ఘనంగా చత్రపతి శివాజీ 394వ జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): చత్రపతి శివాజీ జయంతి 394వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో చెరువు కట్టపై శివాజీ విగ్రహానికి ఆరెకటిక ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు దండేటి కార్ రవి ముఖ్య అతిథులుగా హాజరై ఆయన మాట్లాడుతూ ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటుపడిన గొప్ప మహనీయడని కొనియాడారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడం, తాను చేస్తున్న పని పట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వాన్ని అందరూ ఆదర్శంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంటేకర్ లక్ష్మణ్, పోకల్ కార్ హరినారాయణ, దండేటి కార్ శివకుమార్, జహంగీర్, నర్సింగ్ రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు సమస్యను వెంటనే పరిష్కరించాలి

**- గ్రామ కార్యదర్శులతో సమావేశం - ఎంపీపీ కొప్పు సుకన్య భాష**



యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 19): మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో త్రాగునీరు సమస్యను వెంటనే పరిష్కరించాలని యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష అన్నారు. సోమవారం యాచారం మండల పరిషత్తులో గ్రామ కార్యదర్శులు మరియు స్పెషల్ ఆఫీసర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె సమావేశంలో మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండడం వలన భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ప్రజలకు నీరు అందించడంలో ఇబ్బందులు ఉన్నాయని సమీక్ష నిర్వహించారు. మిషన్ భగీరథ వాటర్. మరియు బోరు వాటర్ తో కలిపి గ్రామ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు నీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. డ్రైనేజ్ సమస్యలు. వీధిలైట్లు ఇలాంటి సమస్యలు రాకుండా సిబ్బందితో కలిసి సమన్వయం చేసుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి. ఎంపీ ఓ ఉమారాణి. తహసిల్దార్ అయ్యప్ప. పంచాయతీరాజ్ ఏఈ ఉస్మాన్. ఏవో సందీప్ కుమార్. గ్రామ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవాలి : ఎస్సై బలరాం నాయక్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19 ) ప్రతి ఒక్కరు దైవ చింతన అలవర్చుకొని భక్తి భావంతో మెలగాలని స్థానిక ఎస్సై బలరాం నాయక్ సూచించారు. సోమవారం పట్టణంలోని ఉదయ నగర్ కాలనీలో ఎల్లమ్మ తల్లి దేవాలయంలో లలిత జంగయ్య యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో కొమరవెల్లి మల్లన్న కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ మార్గాన్ని ఎంచుకొని ఆ దిశగా పయనించినప్పుడే సమాజంలో మంచి పేరు అనుకున్నది సాధించగలుగుతామన్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనను ఆలయ నిర్వాహకులు పూలమాలలు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో. టిల్లు యాదవ్, అనిల్ యాదవ్, మధు యాదవ్, అర్జున్ యాదవ్, భక్తులు కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను వెను వెంటనే పరిష్కరించాలి

మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం కలెక్టర్ గౌతం ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎప్పటి ఫిర్యాదులను అప్పుడే వెను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సారి ప్రజావాణిలో 184 ఆర్జీలు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుండి బీజేపి విజయ సంకల్ప యాత్ర

మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి




వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): చేవెళ్ల లోక్ సభ నియోజక వర్గాలలో రేపటి నుండి బీజేపీ విజయ సంకల్ప యాత్ర తాండూర్ నుండి ప్రారంభమవుతుందని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గలలో మూడు రోజుల పాటు బస్సు యాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు తాండూర్ లో కేంద్ర మంత్రి డియల్ వర్మ విజయ సంకల్ప యాత్ర ప్రారంభిస్తారు అన్నారు. సాయంత్రం వికారాబాద్ బి.జె.ఆర్ చౌరస్థలో రోడ్ షో లో కరీంనగర్ ఎంపీ బండి పాల్గొంటారన్నారు. బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయ సంకల్ప యాత్ర ని విజయ వంత చేయాలనీ..రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో 12 స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, పందు గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, కేపీ రాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

హాజరైన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు



తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 19): తాండూరు పట్టణములో సోమవారం నాడు శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు తాండూరులో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపించింది. పలు చోట్ల శివాజీ మహారాజ్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌లు విడి విడిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో వివిధ పార్టీలకు చెందిన నేతలు మురళీ కృష్ణ గౌడ్, రాజు గౌడ్, నర్సింహులు, శ్రీనివాస్ చారి, నర్సిరెడ్డి వెంకట్ రెడ్డి, డాక్టర్ సంపత్, బాల్ రెడ్డి, నీరజ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రోజు ఓటర్ జాబితా రిపోర్ట్ పొందుపరుస్తాం

ఎన్నికల కమిషన్ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గౌతం






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా నుంచి కలెక్టర్ గౌతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... బిఎల్వో లను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే, పెండింగ్ లో ఉన్న ఫార్మ్ లను పూర్తి చేస్తామని, 18-19 ఏళ్ల ఓటర్ల నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. ప్రతి వారం పొలిటికల్ పార్టీ సమావేశాలను ఏర్పాటు చేసి, ఓటర్ల జాబితాలోని డూప్లికేట్ ఓటర్లను తొలగిస్తామన్నారు. అలాగే, ప్రతి రోజు ఓటర్ల జాబితాపై రిపోర్ట్ పొందుపరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు పట్టణాన్ని కలిసి కట్టుగా ఉంటూ అభివృద్ధిని సాధిద్దాం




- పుష్కలంగా నిధులు ఉన్నాయి
- అక్రమాలకు గురైన పార్కులను రక్షించుకుందాం
- ఎమ్మెల్యే గ్రాంట్ నిధులు కూడా ఇస్తా...
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): తాండూరు పట్టణ అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా ఉంటూ అభివృద్ధిని సాధిద్దాం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడించారు. తాండూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నాడు మున్సిపల్ బడ్జెట్ అనంతరం మీడియా తో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రాజకీయ విబేధాలు పెట్టుకోకుండా ప్రతి కౌన్సిలర్ అభివృద్ధిపై దృష్టి పెట్టి ముందుకు సాగాలని ఆయన కోరారు.మున్సిపల్ బడ్జెట్ లో ప్రతి వార్డుకు సమానంగా నిధులు కేటాయించడం జరిగిందని, మున్సిపాలిటీ లో ఉన్న 36 వార్డులల్లో అభివృద్ధిని సాధించాలని ఆయన అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ అనుమతి మేరకు యభై లక్షల రూపాయల నిధులు కర్చుపెట్టుకోవచ్చునని, ఇందుకుగాను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని, సమస్య ఎక్కువగా ఉన్న వార్డుల్లో ఈ నిధులను ఖర్చు పెట్టుకోవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే గ్రాంట్ కింద కూడా నాలుగు కోట్ల రూపాయలు నిధులు ఇస్తున్ననని కౌన్సిలర్ల సూచనల మేరకు ఈ నిధులను వినియోగించుకోవచ్చునని ఆయన అన్నారు. తాండూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కొన్ని పార్కులు అక్రమాలకు గురయ్యాయని,కొందరు యథేచ్ఛగా కబ్జారు చేసారని,వారి పట్ల కఠిన చర్యలు తీసుకొని పార్కులను రక్షించుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. ఈ ప్రాంతంలో ఉన్న కోటిపల్లి,జుంటుపల్లి ప్రాజెక్టులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి అని,పది సంవత్సరాల నుంచి ఎలాంటి అభివృద్ధి చేయలేదని,ప్రాజెక్టుకు ఉండే కాలువలు పూర్తిగా మట్టితో నిండిపోయాయి అని ఆయన అన్నారు. కోట్ పల్లి ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం రెండు వందల కోట్ల రూపాయల తో ప్రాణాళికి తయ్యారు చేసినట్లు ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే ఈ డిపిఆర్ సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలిపారు. తాండూరు పట్టణ అభివృద్ధి కోసం నిధుల కొరత లేదని పుష్కలంగా నిధులు ఉన్నాయని, అవసరమనుకుంటే అదనపు నిధులు రబడతానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, మున్సిపల్ కమిషనర్ తోపాటు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

## యువ నేత సిద్రాల శ్యాంప్రసాద్‌ను సన్మానించిన యువకులు








యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): తాండూరు నియోజకవర్గం యాలాల మండల పరిధిలోని అక్కంపల్లి, చెన్నారం, అన్నసాగర గ్రామలలో శ్రీ ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నూతన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూల దండలు వేసి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పైలెట్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ.. భావి తరాలకు మహనీయుల చరిత్ర తెలియజేయాలన్న సమన్నత లక్ష్యంతో యాలాల పరిధిలోపలు గ్రామలలో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నాం.కుల మతాలకు అతీతంగా ప్రజలకు నిస్వార్థ సేవలను అందించిన మహనీయుడు ఛత్రపతి. శివాజీ మహరాజ్ పరిపాలన, విధానాలు వ్యక్తిత్వం నేటితరం ఆదర్శంగా తీసుకోవాలి. యాలాల మండల ప్రజలందరికీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 397వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అక్కంపల్లి గ్రామంలో విద్యార్థులతో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు మొట్టమొదటిసారిగా ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం పైలట్ రోహిత్ రెడ్డి అక్కంపల్లి యువకులతో కలసి అన్నదానం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఎస్, రాజు గౌడ్ వైస్ ఎంపీపీ రమేష్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్,యువ నేత సిద్రాల శ్యాం ప్రసాద్, సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ విఠల్ నాయక్,అక్కంపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మి నారాయణ,మాజీ ఉప సర్పంచ్ అశోక్ లను , ఘనంగా సత్కరించారు, ప్రసాద్ గౌడ్,నారాయణ ఎంపీటీసీ మల్లప్ప,గ్రామ యువకులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్చి 3 నుంచి పల్స్ పోలియో

- ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు - మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ (ఫిబ్రవరి 19)ః మార్చి 3 నుండి 6 వ తేది వరకు 0-5 సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటుచేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 3వ తేదీన బూత్ స్థాయి లో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. 4 నుండి 6 తేదీ వరకు ఇంటి ఇంటికీ వెళ్లి ఆశావర్కర్లు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. హై రిస్క్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హై రిస్క్ ప్రాంతాలైన మురికివాడలు, సంచార జాతులు, ఇటుక బట్టీలు, నిర్మాణ స్థలాలలో నివసిస్తున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పోలియో బూతులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. 5 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసేలా చూడాలన్నారు. చిన్నారులకు పోలియో వ్యాధి సోకకుండా ఉండేందుకు ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ప్రసార మాధ్యమాల ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. విద్యాశాఖ అధికారులు విద్యార్థులతో పోలియో మీద ర్యాలీలు నిర్వహించాలని అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలోని మున్సిపల్ కమిషనర్ ల సహాయంతో పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మసీదు, దేవాలయాలలో, సినిమా థియేటర్లలో, రైల్వేస్టేషన్లలో, పోలియో చుక్కల గురించి అనౌన్స్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి రఘునాథ స్వామి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సరస్వతి, శిశు సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, వైద్యాధికారులు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీకి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి

- భారతజాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు
- ఒక సువిశాల మహా సామ్రాజ్యాన్ని నిర్మించిన శివాజీ
- స్త్రీల విషయంలో శివాజీ చాలా ఉన్నతమైన వైఖరి కలిగిన వ్యక్తి





బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 19); చత్రపతి శివాజీ మహారాజు 394 వ జయంతి వేడుకలు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లల గూడలో చందనచెరువు కట్టపై గల చత్రపతి శివాజీ విగ్రహానికి మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ... భారతజాతి సందర్భంగా చెప్పుకునే వీరుడు యావత్ భారత వీరత్వాని కి ప్రతిక గా కొలుచుకునే ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. ఏ భావజాలం ఈ దేశంలో సువిశాల భూభాగాన్ని జయించిన శివాజీ మహారాజు చక్రవర్తి అన్నారు. ల విషయంలో శివాజీ చాలా ఉన్నతమైన వైఖరి కలిగిన వ్యక్తిత్వం భావితరాలకు స్ఫూర్తిని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు అనిల్ కుమార్ యాదవ్, ఇంద్రవత్ రవి నాయక్ ,బొక్క రాజేందర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు డివిజన్ అధ్యక్షులు నాయకులు సిద్దాల బీరప్ప, సాయినాథరెడ్డి, రాజకుమార్, ప్రవీణ్ రెడ్డి, శశి పాల్ రెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు సిరులు బాల్ సునీత బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



ఏనుగు జంగారెడ్డి నివాసానికి మంత్రి శ్రీధర్ బాబుకందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19) ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో హార్డ్వేర్ పార్క్ అపోలో మైక్రోసాఫ్ట్ కంపెనీ ఈ సిటీ సోలార్ రిన్యూ ఎంఓయు స్థాపన చేసిన అనంతరం రాష్ట్ర ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి నివాసానికి వెళ్లారు. మంత్రి వెంట మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి ,శ్రావణి రెడ్డి , కృష్ణ నాయక్, అందుగుల సత్యనారాయణ, రాకేష్ గౌడ్, నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కను కలిసి 'పట్నం' దంపతులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి19)ఃరాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను సోమవారం నగరంలోని ఆయన నివాసంలో "పట్నం" దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతో భేటి అయ్యారు.జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి ఈ మధ్యే కాంగ్రెస్ లో చేరిన సందర్భంగా ఆయన నివాసానికి మాజీ మంత్రి , ఎమ్మెల్సీ మహేంధర్ రెడ్డి, జడ్పి చైర్ పర్సన్ సునీతారెడ్డి వెళ్లి కలిశారు. మా భేటి మర్యాదపూర్వకంగా జరిగిందని, ఎలాంటి రాజకీయాలు చర్చించలేదలి సునీతారెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బట్టి గారికి పట్నం దంపతులు శాలువా కప్పి పూలబొకే అందించారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19)ః పల్లెలు అభివృద్ధి చెందినప్పుడు పట్టణాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కండ్లపల్లి బాకాపూర్ పూడూర్ మంచన్పల్లి గట్టుపల్లి మాటుగూడెం గ్రామాలలో ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దశలవారీగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం పెద్ద ఉమ్మెంతల్ గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరాఠా సామ్రాజ్య స్థాపనకు ఎనలేని కృషి చేశాడని కొనియాడారు యావత్ భారతం ఆయన వీరత్వానికి ప్రతికగా ఈ జయంతి వేడుకలను జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, సొసైటీ ఛైర్మన్ సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, పెంటయ్య, షకీల్, కండ్లపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ భగవాన్దాస్, మాజీ సర్పంచ్ రాములు, మైనార్టీ నాయకులు అజీమ్ పటేల్, అబ్బాస్ ఖాన్, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేష్ గుప్త, నరేష్, మండల మహిళా నాయకురాలు బాలమని, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పరిగి డీఎస్పీ కరుణ సాగర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి

## ప్రజాసంఘాలు దోమ తహసీల్దార్‌కి మెమోరాండం



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19)ః భూ వివాదలో జోక్యం చేసుకొని అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై బాధితుడు అయూబ్ అనే వ్యక్తిని బెదిరించి, ఆయన ఖాస్తు ఉన్న భూమిని కబ్జా విడిపించి అధికార పార్టీ నాయకుల అనుచరులకు భూమి కబ్జా ఇప్పించి, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న పరిగి డీఎస్పీ కరుణ సాగర్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చెయ్యాలని నేడు వ్యవసాయ కార్మిక సంఘం, బీమ్ ఆర్మీ సంఘం ఆధ్వర్యంలో దోమ తహసీల్దార్ కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్బంగా బీమ్ ఆర్మీ జిల్లా నాయకులు అంజి రావణ్,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎహ్. సత్యయ్య, రఘురామ్ మాట్లాడుతూ... దోమ మండలం, ఉదన్ రావ్ పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ అయూబ్ అనే వ్యక్తి తిమ్మాయిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ -50/జీ/1 లో విస్తీర్ణం :1-09 ఎకరాలు 2018లో కొనుగోలు చేసి అప్పటి నుండి ఖాస్తులో ఉన్నారని కాని అధికార పార్టీకి చెందిన అనుచరులు కొందరు అయూబ్ భూమినికబ్జా చేశారు. బాధితుడు దోమ పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేయగా అప్పుడున్న ఎస్ఐ రవి కనీసం ఫిర్యాదు కూడా తీసుకోలేదు. దరఖాస్తు తీసుకోవాలంటే ఖర్చు అవుతుందని 30 వేల రూపాయలు బాధితుల దగ్గర అప్పుడున్న ఎస్ఐ రవి ఫోన్ పే ద్వారా తీసుకోవడం జరిగిందన్నారు. అందుకని డీఎస్పీ కైనా ఫిర్యాదు ఇద్దామని డీఎస్పీ దగ్గరికి వెళ్తే ఆ కబ్జా చేసే వాళ్ళు అధికార పార్టీ అనుచరులు మేమేం చేయలేము అని బాధితుల్ని బెదిరించి పంపారన్నారు. ఎవరైన భూమిలో కబ్జాలో ఉంటే వారి కబ్జా కాపాడే బాధ్యత పోలీస్ లపై ఉంటుందని కాని ఎవ్వడో కోన్ కిస్కా గొట్టం గాడు వచ్చి భూములను కబ్జాలు చేస్తే ఆ కబ్జా దారులతో కుమ్మక్కై బాధితులకు అన్యాయం చేస్తారా..!అధికార పార్టీ నాయకులు చట్టావిరుద్ధంగా కబ్జాలు చేస్తే వారితో కుమ్మక్కై బాధితులకు అన్యాయం చేస్తున్నాడు.ఒకవేళ అధికార పార్టీ నాయకులకు భయపడితే ఉద్యోగానికి రాజీనామా చేసి ఇంటి దగ్గర కూర్చోవాలి. కాని ప్రజల కోసం పనిచేస్తామని ప్రజలను మోసం చేసి అధికార పార్టీ నాయకులకు కొమ్ముఖస్తారా...గతంలో రఘువాపూర్ గ్రామం భూమి విషయంలో కూడా గిరిజన యువకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారు. ఆ కేసువిషయంలో డీఎస్పీ ఆఫీసులో పంచాయితీ పెట్టి ఆ గిరిజన యువకులకు 1.30కోట్లా రూపాయలు ఇపిస్తానని డీఎస్పీ సెట్టిల్మెంట్ చేసి చివరకు ఆ గిరిజన యువకుల డీఎస్పీ మోసం చేశాడు. ఈ రాకంగా అనేక సివిల్ కేసులలో అనేక మందిని ఇబ్బందులకు గురిచేశారు. ఎస్సి, ఎస్టీ కేసులలో బాధితులను ఇబ్బందులకు గురించేశాడు. ఇలాంటి డీఎస్పీ పరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురూతున్నారు. ఈలాంటి చట్టావ్యతిరేక కార్యకలపాలు చేస్తున్న డీఎస్పీ కరుణ సాగర్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చెయ్యాలని నేడు జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ లకు మెమోరాండం లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

★ నేటి తరం యువతకు చత్రపతి శివాజీ మహారాజ్ అదర్శం ★ యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా





యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19)ః యాలాల మండలం:పరిధిలో సోమవారం యాలాల జుంటుపల్లి గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ 394వ జయంతిలో ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా. ఈ సందర్బంగా మాట్లాడుతూ... నేటితరం యువత మరాఠా యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలి యాలాల మండల కేంద్రంలో శివాజీ జయంతోత్సవాల్లో వారు మాట్లాడుతూ... మండల కేంద్రంలో గతంలో వివేకానంద, అంబేద్కర్,గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూత్ శివాజీ విగ్రహం కావాలని కోరగా వెంటనే ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా త్వరలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని యూత్ కోరిక మేరకు మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంతో యువకులు ఆనందంతో చేశారు,ముస్లిం రాజ పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మత మార్పిడి కొనసాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణపై ఛత్రపతి శివాజీ చూపిన చోరువతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందన్నారు. తన తల్లి జీజీయ బాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత,విస్తరణ కోసం బీకరమైన యుద్ధాలు చేసి ముస్లింల రాజుల నుంచి హిందువులను కాపాడిన ఘనత శివాజీదే అన్నారు.ప్రస్తుతం దేశంలో ఉగ్రవాదం పెరిగిపోవడానికి దేశంలోని రాజకీయ పార్టీలలో ఐక్యత లేకపోవడమేనన్నారు. హిందూవులు శాంతి కాముకులని,శాంతి,సహనంతో ఉండటంతోనే పరాయి దేశస్థులు పెట్రేగిపోతున్నారని అన్నారు. దేశంలో అక్రమంగా నివాసం ఉంటున్న విదేశియుల పట్ల మోదీ ప్రభుత్వం సీఏఎ,ఎన్‌పీఆర్,లాంటి నిబంధనలతో ముందుకు వచ్చిన తరుణంలో దేశంలోని కుహనలౌకిక వాదులు వ్యతిరేకించడం దేశ భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందన్నారు.భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంచలనే లక్ష్యంతో ప్రభుత్వం చేస్తున్న కృషికి దేశ పౌరు లందరూ మద్దతు ఇవ్వాలని అన్నారు.ప్రతి పౌరుడు ముందుగా దేశ భద్రతకు పాటు పడుతూ దేశ హితం కోసం ముందు కెళ్లాలన్నారు. యువత చెడు మార్గంలో కాకుండా హిందూ సమాజం ఉద్దరణ కోసం పాటుపడుతూ,సంస్కృతి సాంప్రాదాయాలను గౌరవించాలని అన్నారు.ఈ కార్యక్రమం యాలాలలో మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ ఉప సర్పంచ్ శ్రీనివాస్,ఆకుల బస్వరాజ్, రవీందర్, శ్యామ్ ప్రసాద్, పాండు మలిగేరి నర్సిములు, జుంటుపల్లి ఎంపీటీసీ వెంకట్ రెడ్డి,హిందూ వాహిని సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి, కాశినాథ్, అరవింద్, గోపి, శివ, జుంటుపల్లి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ నూతన కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ల బృందం



మేడిపల్లి, ఫిబ్రవరి (ఫిబ్రవరి 19)ః బోడుప్పల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గాజి ంా ఎ ు లిం గ ం పదవీబాధ్యతలు చేపట్టిన సందర్బంగా కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, సింగిరెడ్డి పద్మా రెడ్డి, సీసా వెంకటేష్ గౌడ్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, భూక్యా సుమన్ నాయక్ , కో ఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్న గౌడ్,కమిషనర్‌ని కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బోడుప్పల్ కార్పోరేషన్ అభివృద్ధి ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరామని తెలిపారు. అభివృద్ధి లో తమ వంతు సహాయ సహకారాలు కూడా అందిస్తామని కార్పొరేటర్ లు తెలియజేసారు.

## సీఈఐఆర్ పోర్టల్‌తో ఫోన్ రికవరీ

★ బాధితునికి సెల్ ఫోన్ అందజేసిన యాలాల ఎస్ఐ పి. శంకర్



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19)ః యాలాల మండల కేంద్రంలోని సెల్‌ఫోన్లు దొంగతనానికి గురైనా,పోగొట్టుకున్నా బాధితులు సెంట్రలైజ్డ్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిఫికేషన్ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్‌లో పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకుంటే త్వరగా ఫోన్లు గుర్తించి బాధితులకు అప్పగిస్తామని యాలాల ఎస్ఐ శంకర్ తెలిపారు. యాలాల మండలం జుంటుపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ గ్రామం నుంచి తాండూరు వెళ్లే మార్గంలో మొబైల్ ఫోన్ పోగొట్టుకో పోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు,ఈ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ ను రికవరీ చేసి సోమవారం యాలాల పోలీస్ స్టేషన్లో బాధితునికి అందజేశారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన మోత్కూరు గ్రామస్తులు, కే ఎస్ ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19)ః దోమ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కి నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా వచ్చినఆనంద్ కుమార్‌కి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సన్మానించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ. ఈ సన్మాన కార్యక్రమంలో రామకృష్ణ ధనేశ్వర్, ముత్యాల్ రెడ్డి, లింగయ్య,ఆనంద్, షబ్బీర్,చంద్రకాంత్, రవికుమార్,చాంద్ పాషా,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ మహేష్ బాబుని సన్మానించిన మోత్కూర్ గ్రామస్తులు, కెఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19)ః దోమ మండలకేంద్రంలోని మండల కార్యాలయంలో నూతన ఎంపిడిఓ మహేష్ బాబుకి కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో రామకృష్ణ ధనేశ్వర్, ముత్యాల్ రెడ్డి, లింగయ్య,ఆనంద్, షబ్బీర్,చంద్రకాంత్, రవికుమార్ పాల్గొన్నారు.

# నీటి కుళాయిలు ఏర్పాటు



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19)ః దోమ మండలపరిధిలోని మోత్కూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు త్రాగడానికి నీటి కుళాయిలు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయాలని కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మని కోరారు. ఆ విషయానికి సానుకూలంగా స్పందించి ఉపాధ్యాయుల కోరిక మేరకు నీటి కుళాయిలను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాలరాజు,రామకృష్ణ ధనేశ్వర్,ముత్యాల్ రెడ్డి,లింగయ్య, ఆనంద్,షబ్బీర్, చంద్రకాంత్, రవికుమార్, మొగులయ్య, మహమూద్,మల్లేశంమరియు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19)ః పరిగి మున్సిపల్ పట్టణానికి నూతనంగా బదిలీపై వచ్చిన మున్సిపల్ కమిషనర్ వెంకయ్యను సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, మాజీ వార్డు సభ్యులు అక్బర్, సర్వర్, అనెం ఆంజనేయులు, మాణిక్యం, మహిపాల్, మాజీ మార్కెట్ డైరెక్టర్ కుర్వ నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో యువత ముందుండాలి

## - కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి - క్రికెట్ పోటీల కరపత్రం ఆవిష్కరణ



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఈ నెల 22 నుండి జరిగే వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ పోటీల కరపత్రాన్ని సోమవారం మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ పోటీల్లో గ్రామంలోని క్రీడాకారులందరూపాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాషా, నాయకులు దాసరమోని రమేష్, మాసయ్య గౌడ్, సాతిరి ఎల్లేష్, మార సురేష్, డాక్టర్ దశరథ, మాదగోని జంగయ్య గౌడ్, ఎన్నిదుల సురేష్, మానిపాటి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# ఈనెల 23 నుండి దిల్‌వార్‌ఖాన్‌పల్లిలో లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

## ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యే కసిరెడ్డికి నిర్వాహకుల ఆహ్వానం

మాడ్గుల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 19: మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామపంచాయతి పరిధిలోని దిల్‌వార్‌ఖాన్‌పల్లి గ్రామంలో ఈనెల 23నుండి లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఉత్సవనిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, రైతుసమన్వయసమితి మాజీ అధ్యక్షులు సూదిని శ్రీనివాస్‌రెడ్డి, ఇర్విన్, దిల్‌వార్‌ఖాన్‌పల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, యువన కాంగ్రెస్ నాయకులతో కలిసి ఉత్సవకమిటి నాయకులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నట్లు లక్ష్మీచెన్నకేశవస్వామి ఉత్సవకమిటి సభ్యులు తెలిపారు.



# ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతా

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధిలోని 19,21,22,23 వార్డుల్లో సుమారు 4కోట్ల 62 లక్షల రూపాయల నిధులతో పల్ అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లను ఉపేక్షించేదిలేదని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ లో పనులను వేగవంతం చేయాలని, కాలనీలల్లో ప్రజలకు మౌలిక సదుపాయల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి. సత్యనారాయణ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కోశికె ఐలయ్య, టిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రమావత్ కళ్యాణ్ నాయక్, టీపీసీసీ సభ్యులు మరియు కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, నక్క శివలింగం గౌడ్, మేతరి అనురాధ దర్శన్, గుండా భాగ్యమ్మ ధనరాజ్, నారని కవిత శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ భీమిరెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, తాటిచెట్టు అశోక్ గౌడ్, మోహన్ నాయక్, దేశ నాయక్, రాగ్యా నాయక్, రాజు నాయక్, మోహన్ నాయక్ వెంకట్రావు, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, వెంకటేష్ చారి, భూపతి, శేఖర్ యాదవ్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న ఎమ్మెల్యే శంకర్



కేశంపేట్, మేజర్ న్యూస్, (ఫిబ్రవరి 19): మండలం లో వివిధ గ్రామాలలో కొత్తగా నిర్మిస్తున్న సిసి రోడ్ల భూమి పూజ మరియు కల్యాణ లక్ష్మి చెక్ ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొననున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. సంగెం లోసీసీ రోడ్లు కు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు ఎక్లాస్ ఖాన్ పెట్ గ్రామంలో సీసి రోడ్లకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు తుల్వాని గడ్డ లో భూమి పూజ కార్యక్రమంలో కొత్త పెట్ గ్రామంలో సీసీ రోడ్ల భూమి పూజ, సంత పూర్ లో సీసీ రోడ్లకు భూమి పూజ , కేశంపేట్ లో సీసీ రోడ్లకు భూమి పూజ మండల కేంద్రము లో కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు చెక్ ల పంపిణీ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ , మరియు విశాల శ్రావణ్ రెడ్డి విచ్చేస్తున్నారు. కావున కేశంపేట్ మండల కాంగ్రెస్ కార్యకర్తలు, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు ,కాంగ్రెస్ అనుబంధ సంస్థలు ,గ్రామ కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ అభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కేశంపేట్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గూడ వీరేశం ఓ ప్రకటనలో తెలియజేశారు.

## అరికటిక సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19 ) ఆమనగల్లు పట్టణంలో సోమవారం ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 394 వ జయంతి వేడుకలు ఆమనగల్లు పట్టణం లోని శివాజీ చౌక్ వద్ద ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, అరకటిక సంఘం అధ్యక్షుడు మల్కేడి శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము, సంఘం ఉపాధ్యక్షులు రమేష్, కార్యవర్గ సభ్యులు కమ్లేకర్ విజయ్, సంఘం నాయకులు మల్కేడి నిరంజన్, మల్కేడి యాదిలాల్, శ్రీధర్, కమలేకర్ బబ్లు, కమలేకర్ శంకర్, సుభాష్, కార్తీక్, నాగులు, శ్రీనివాస్, కుమార్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గర్భకోశ నివారణ చికిత్సలు చేయించాలి

## పశు వైద్యులు డాక్టర్ షైన్ షేక్



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19) పశువులకు గర్భకోశ నివారణ చికిత్సలు చేయించాలని రాచులూర్ క్లస్టర్ డాక్టర్ షైన్ షేక్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని బేగ రుకంచ, వావిళ్ళకుంట తండా గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు వైద్య చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు తమ దూడలకు నట్టల నివారణ మందులు వేయించాలని, గ్రామంలో ఏర్పాటు చేసే ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరంలో భాగంగా 29 దూడలకు నట్టల నివారణ మందులు తాగించామని, 13 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు నిర్వహించామని, రెండు దూడలకు ఎదకు వచ్చిన పశువులకు కృత్రిమ గర్భోత్పత్తి చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి, ఎల్ ఎస్ ఏ సామయ్య, వి ఏ రమేష్, లింగం, శివకుమార్, రైతులు మారమోని యాదయ్య, జె. నరసింహ, కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరిన కౌన్సిలర్ నారని కవిత శేఖర్ గౌడ్



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (ఫిబ్రవరి 19):తుర్కయంజాల్ మున్సిపాలిటీ, కమ్మగూడ 19వ వార్డు కౌన్సిలర్ నారని కవిత శేఖర్ గౌడ్ సోమవారం సొంతగూటి అయినా కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి ఆధ్వర్యంలో వార్డు అభివృద్ధి కొరకై, స్థానిక ప్రజలకు పల్ మౌలిక సదుపాయల కొరత లేకుండా చూడాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కవిత శేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి సాధ్యమని, ఇప్పటికే మున్సిపల్ చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి సహకారంతో తమ వార్డులో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వార్డు పరిధిలో నూతన కాలనీలు పెరుగుతున్న నేపథ్యంలో అభివృద్ధి కుంటుపడకూడదన్న ఉద్దేశంతో పార్టీ మారేందుకు సిద్ధపడినట్లు తెలిపారు. ఇకపై మల్‌రెడ్డి సోదరుల నాయకత్వంలో పూర్తి స్థాయిలో పని చేస్తామని అన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

## ఆమనగల్లు ఎస్సై బలరాం




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19 )విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించి తమ జీవితాలను బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని ఆమనగల్లు ఎస్సై బలరాం నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని వివేక విద్యా భారతి ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో బాలికల విభాగంలో 3వ బహుమతి, బాలుర విభాగంలో 4వ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల యజమాన్యం అభినందన సభ ఏర్పాటు చేసింది.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. ఎదుగుతున్న విద్యార్థి విద్యార్థులకు క్రీడలు ఆడడం వల్ల శరీర ధారుఢ్యానికి ఎంతగానో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో పిఈ టి సుశీల, పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ మహమూద్, ఉపాధ్యాయులు అజ్రా, మల్లేష్, స్వప్న, కరుణాకర్, విజేందర్, రత్నకుమారి తదితరు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం
20 ఫిబ్రవరి 2024

# భూదాన్ భూములు పేదలకే దక్కాలి

## తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షులు శంకర్ నాయక్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): భూదాన్ భూములు పేదలకే దక్కాలని తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షులు శంకర్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం శంకర్ నాయక్ వికారాబాద్ జిల్లా కేంద్రంలో సర్వో దయమండలి సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ 5 వందల ఎకరాలలో ట్రస్టును ఏర్పాటుచేసి భూదాన్ భూముల పరిరక్షణకు కృషి చేశారని పేర్కొన్నారు. 1951-52 లో భూమి లేని వారికి భూమి ఇవ్వాలనే ఉద్దేశంతో ఉద్యమాన్ని ఉధృతం చేశారని అన్నారు. భూములు లేని వారి పక్షాన పేదవారికి భూములు కావాలని కమ్యూనిస్టులు పోరాటం చేశారని పేర్కొన్నారు. ఉద్యమం ఉధృతం కావడం వలన ఆనాటి ప్రధానమంత్రి నెహ్రూ ఆచార్య వినోభా భావెను పిలిచి శాంతి నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారని అన్నారు. ఈ పోరాటం వలన చాలామంది జైల్లో ఉండేవారని, ఆ సమయంలో వినోబా భావే 40 మంది ఎస్సీ కుటుంబాలను పిలిచి సమావేశం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఆ సమయంలో కుటుంబ సభ్యులు ఒక్కొక్కరికి రెండు ఎకరాల పొలం ఇస్తే బాగుంటుందని అభిప్రాయం తెలిపారని పేర్కొన్నారు. వెదిరే రామచంద్ర రెడ్డి భూస్వామిని కలిసి పేదలకు 80 ఎకరాలు కావాలని కోరడంతో ఆయన ఉదార స్వభావంతో 100 ఎకరాల భూమిని రాసిచ్చాడని పేర్కొన్నారు. ప్రస్తుతం భూదాన్ భూములు పేదలకు కాకుండా బడా బాబుల చేతిలో ఉన్నాయని ఆ భూములను బడా బాబుల చేతిలో నుండి తీసుకొని పేదలకు పంచాలని అన్నారు. వికారాబాద్ ప్రాంతంలో సుమారు 1000 ఎకరాల భూదాన్ భూములు కలవని తెలిపారు. భూదాన్ భూములను సర్వోదయ మండలి ట్రస్ట్ నుండి ప్రోసిడింగ్ ఇవ్వాలని, ఈ భూముల మీద తాసిల్దారుల అధికారం ఉండదని పేర్కొన్నారు. పేదలకు న్యాయం చేయాలని సదుద్దేశంతో వికారాబాద్ జిల్లా కేంద్రంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన జిల్లా కమిటీని నియమించారు. సర్వోదయ మండలి వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా నస్కల్ గ్రామానికి చెందిన సుజాత, ప్రధాన కార్యదర్శిగా సత్య నారా యణ, ఉపాధ్యక్షులుగా ఎం రాములు, కార్యదర్శిగా కే శివకుమార్, ప్రజా ప్రతిని ధిగా డి చంద్రశేఖర్, కోశాధికారులుగా బి బాలయ్య, ఆనందం లను ఎన్ను కున్నారు.

# రేపు సీఎం రేవంత్ రెడ్డి రాక

## వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): కొడంగల్ నియోజకవర్గానికి 21న బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రావు తెలిపారు. రూ.2.945 కోట్లతో నిర్మించనున్న నారాయణపేట కొడంగల్- ఎత్తిపోతల పథకం. 360 కోట్లతో ప్రభుత్వ వెటర్నరీ కాలేజీ.344.5 కోట్లతో డబుల్ రోడ్లకు బ్రిడ్జి నిర్మాణాలకు. 224.50 కోట్లతో మెడికల్ నర్సింగ్ ఫిజియోథెరఫీ కాలేజీ లకు. కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో 220 టీచింగ్ కాలేజీకి.213.20 కోట్లతో పంచాయతీరాజ్ రోడ్లకు. 40 కోట్లతో ఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్లకు. 30 కోట్లతో గవర్నమెంట్ ఇంజనీరింగ్ కాలేజీకి. 27.86 కోట్లతో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన బీటీ రోడ్లకు. 14.26 కోట్లతో దౌలతాబాద్- బొంరాస్ పేట్ మండలాలలో జూనియర్ కాలేజీలకు నిధులు కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి మండల పార్టీ ఎంపిటిసి మంజుల దస్తప్ప వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రాములు కోటం రాములు కిష్టప్పలు పాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరం విజయవంతం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19 ) జిల్లా అందత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కృష్ణ ఆదేశానుసారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, రాంరెడ్డి ఐ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పరీక్షిత్ ప్రారంభించారు. కంటి చూపు మందగించిన వారికి వృద్ధులకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు కొండంత అండగా ఉండి ఉచితంగా ఆపరేషన్లు చేయించడం ఎంతో గర్వకారణం అని డాక్టర్ పరీక్షిత్ అన్నారు. శిబిరంలో కంటి వైద్యులు యం.చంద్రశేఖర్ 95 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 35 మందికి ఆపరేషన్ నిమిత్తం రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించినట్లు పిఆర్ఓ ఎం.ఏ.పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి హెల్త్ సూపర్వైజర్ తిరుపతిరెడ్డి, ఫాస్ట్ రీజినల్ చైర్మన్ ఎం చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాషా ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పలు గ్రామాల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

## వేడుకల్లో పాల్గొన్న మారుతి కిరణ్ బునేటి



పరిగి రూరల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): పరిగి మండలం చిట్యాల, మరియు పెద్ద ఉమ్మెత్తల్ గ్రామంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పరిగి నియోజకవర్గం ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి ఈ సందర్భంగా మారుతి కిరణ్ మాట్లాడుతూ 500 సంవత్సరాల చరిత్ర గల రాకంచెర్ల యోగానంద నరసింహ స్వామి క్షేత్రానికి అనుబంధంగా ఉన్న పెద్ద ఉమ్మెత్తల్ గ్రామం నుండి చత్రపతి శివాజీ మహారాజ్ మొదటి విగ్రహా ఆవిష్కరణను ప్రారంభించారు. మొగలుల సామ్రాజ్యాన్ని ఎదిరించి మరట సామ్రాజ్యాన్ని స్థాపించిన హైందవ జాతి సూరీడు చత్రపతి శివాజీ మహారాజ్ అనిమారుతీ కిరణ్ బునెటి కొనియాడారు. పరిగి నియోజకవర్గంలో ఉన్న ప్రతి హిందువును చైతన్య పరచడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని చిన్న పెద్ద అందరూ చత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కేశవులు, మరియు పార్టీ సీనియర్ నాయకులు గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గొట్టిముక్కలలో ఘనంగా ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ

- జై భవాని- జై శివాజీ నినాదాలతో మారు మ్రోగిన గ్రామం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): పరమతలను గౌరవిస్తూ, హిందు మత స్థాపనకు ఛత్రపతి శివాజీ చేసిన కృషిని మరువలేనిదని మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వీరితో పాటు బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి,బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు టి.సదానంద రెడ్డి, బిజెపి నాయకులు నవీన్ కుమార్‌లు ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ... ఛత్రపతి శివాజీ మహరాజ్ హిందు సామ్రాజ్య స్థాపనకు గెరిల్లా యుద్ధ తంత్రాలను ప్రదర్శించారని తెలిపారు. ఇతర మతలను గౌరవిస్తూనే హిందు సామ్రాజ్యన్నీ ఏకదాటి పైకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు ఛత్రపతి శివాజీ మహరాజ్ ఆశయసాధన కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం గ్రామ పురా విధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి తీవ్రమైన పోటీ

- చైర్మన్ పోటీలో అందరూ ఎమ్మెల్యే అనుచరులే
- ప్రతిపక్షమైన. అధికారపక్షమైన ఎమ్మెల్యేతోనే ముచ్చర్ల సంపత్
- యాచారం మండలానికి చైర్మన్ పదవి దక్కించుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్లు తీవ్ర ప్రయత్నాలు...
- ముచ్చర్ల సంపత్ కే పార్టీ సీనియర్లు మ్రొగ్గు
- ఎమ్మెల్యే రంగారెడ్డికి బలమైన పరీక్ష



యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 19) : ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కించుకోవడానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో తీవ్రమైన పోటీ నెలకొంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో చైర్మన్ పదవిని దక్కించుకోవాలని తీవ్రమైన పోటీ పడుతున్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డికి తమ అనుచరులు కలిసి వినతి పత్రాలు అందజేయడం తెలిసింది. కానీ చైర్మన్ పదవి కి పోటీపడుతున్న మంకాల కర్ణాకర్. మంకాల దాసు. సంపత్. ఎమ్మెల్యే అనుచరులే. ఎమ్మెల్యే ఏ ఒక్కరికి హామీ ఇచ్చిన ఇబ్బంది పడుతున్నట్టు తెలుస్తుంది. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ జనరల్ కావడంతో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సత్తు వెంకటరమణ రెడ్డిని ఎంపిక చేశారు. ఎస్సీ రిజర్వ్డ్ కావడం వల్ల కొంతకాలం మాజీ ఎమ్మెల్యే మార్కెట్ చైర్మన్ పదవి కొంతకాలం నిర్లక్ష్యం చేయడం వల్ల ఎస్సీ సామాజిక వర్గం ఆ పార్టీ కార్యకర్తలు ఆయనపై పలు ఆరోపణలు ఆరోపించారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో పార్టీలో సీనియర్ నాయకుడు ఆయన అనుచరుని ఎరువుల చంద్రయ్యను చైర్మన్ ఎంపిక చేశారు. పదవి కాలం రెండు సంవత్సరాలు కాక ముందే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం రాగానే మార్కెట్ కమిటీ చైర్మన్ ల పదవులను తుమ్మల నాగేశ్వరరావు రద్దు చేశారు. ప్రస్తుతం ఇబ్రహీంపట్నం. మంచాల మండలలా కు చైర్మన్ పదవి అవకాశం దక్కింది. యాచారం మండలానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కాలని పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మండల పరిధిలో నక్క ర్త మేడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ముచ్చర్ల సంపత్ తనకి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కించుకోవాలని ఎమ్మెల్యేను పలుమార్లు కలిసినట్లు తెలుస్తుంది. అధికారపక్షమైన. ప్రతిపక్షమైన ఎమ్మెల్యే రంగారెడ్డి వెంటనే సంపత్ కుమార్ ఉన్నారు. ఆయనకు బాసు ఎవరంటే ఎమ్మెల్యే రంగారెడ్డి అనే కాంగ్రెస్ పార్టీలో చర్చనిజం అయింది. కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన నాటినుండి ఆ కుటుంబం ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ కుటుంబమే. పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి. ఆ గ్రామంలో ఎన్ని అడ్డంకులు అయినా ఎదురు నిలబడి పార్టీ కోసం తన మీద ఎన్ని కేసులు పెట్టిన అనుభవించిన వ్యక్తి. రంగారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిచే వరకు తన వెంటే ఉండి కాంగ్రెస్ పార్టీ నుండి ఎందరో పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు వెళ్లిపోయిన సంపత్ నిరంతరం పార్టీ కోసం. ఎమ్మెల్యే గెలువు కోసం కృషి చేశాడు. నిజానికి మండలాల వారిగా నిర్ణయం తీసుకున్న యాచారం మండలానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కాల్సిందే.. కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సంపత్ కు ముగ్గురు పిల్లలకు ఉండడంతో స్థానిక ఎన్నికలలో ఏ పదవిని పోటీ చేయడానికి అర్హుడు కాదు. కానీ పార్టీ కోసం కష్టపడే వారిని చైర్మన్ పదవి బాధ్యత అప్పజెప్పాలని ఎమ్మెల్యేకు పలువురు నాయకులు అభిప్రాయాలు తెలియజేస్తున్నారు. ఎమ్మెల్యే ఎవరు వైపు.. ఏ మండలానికి ప్రాధాన్యత ఇస్తాడో.. వేచి చూడాలి